ఏప్రిల్ 17, 2004

## ఆర్‌బిఐచే ప్రవాస భారతీయ (నాన్-రెసిడెంట్) డిపాజిట్ పథకాల హేతుబద్ధీకరణ.

1) ఎన్ఆర్ఇ - టర్మ్ డిపాజిట్లపై వడ్డీపై గరిష్ట పరిమితి : ప్రస్తుతం ఉన్న వివిధ నాన్ రెసిడెంట్ డిపాజిట్ పథకాలను సమీక్షించిన పిదప, ఈ క్రింది చర్యలు వెంటనే తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది.

1 నుండి 3 సంవత్సరాల కాల వ్యవధి గల ఎన్ఆర్ఇ (ఎక్టర్నల్) (రూపాయి) డిపాజిట్లపై చెల్లించడానికి అంగీకరించిన వడ్డీరేటు, అమెరికన్ డాలర్లపై చెల్లించే లిబోర్/స్వాప్ రేట్లను మించి ఉండరాదు. ఈ వడ్డీ రేట్లు ఏప్రిల్ 17, 2004, బ్యాంకుల వ్యాపార వేళలు ముగిసే సమయం నుంచి అమలులోకి వస్తాయి. కాగా, ఈ వడ్డీ రేట్లు తదుపరి ప్రకటన విడుదల అయ్యేవరకూ అమలులో ఉంటాయి.

మూడు సంవత్సరాల కాల వ్యవధిగల గడువు తీరిన డిపాజిట్లకు కూడా పైన నిర్ణయించిన వడ్డీ రేట్లు వర్తిస్తాయి. అలాగే కాలవ్యవధి తీరిపోయి, కొనసాగింపబడుతున్న ఎన్.ఆర్.ఇ. డిపాజిట్లకు పై వడ్డీ రేట్లలో మార్పులు వర్తిస్తాయి.

జులై 17, 2003 నుండి నాన్ రెసిడెంట్ ఇండియన్లకు ఇవ్వజూపే వడ్డీరేట్లలో స్థిరత్వం కోసం, ఈ వడ్డీరేట్లను డాలర్

నిల్వలపై అంతర్జాతీయంగా లభించే లిబోర్/స్వాప్ రేట్లతో ముడి పెట్టడం జరిగింది. ఈ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటు జులై 17, 2003న లిబోర్/స్వాప్ రేట్లపై (సమాన కాలవ్యవధి గల డిపాజిట్లకు) 250 పాయింట్ల నుండి 100 పాయింట్లకు, ఇంకోసారి అంటే అక్టోబర్ 18, 2003 తేదీ నాడు మరో 25 బేసిస్ పాయింట్లు లిబోర్/స్వాప్ రేట్లపై తగ్గించడం జరిగింది.

2) ఎన్ఆర్ఇ పొదుపు ఖాతాలపై (సేవింగ్స్ డిపాజిట్లు) వడ్డీ :

వివిధ ఎన్ఆర్ఇ డిపాజిట్లపై చెల్లించే వడ్డీలలో సమతుల్యత సాధించే ఉద్దేశ్యంతో, ఎన్ఆర్ఇ పొదుపు డిపాజిట్లపై కూడా వడ్డీరేటును లిబోర్/స్వాప్ వడ్డీ రేట్లకు ముడిపెట్టడం జరిగింది. ఈ మారిన వడ్డీ రేటు, ఏప్రిల్ 17, 2004 తేది వ్యాపార వేళలు ముగిసే సమయం నుండి అమలులోకి వస్తాయి. ఎన్ఆర్ఇ సేవింగ్స్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీ, ఆరు నెలల కాలవ్యవధిగల అమెరికన్ డాలర్ డిపాజిట్లపై చెల్లించే లిబోర్/స్వాప్ వడ్డీ రేట్లను మించరాదు. సేవింగ్స్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్ణయిస్తారు. ప్రస్తుతం త్రైమాసికపు వడ్డీరేటు, ఇంతకుముందు ముగిసిన త్రైమాసికపు ఆఖరి పని దినము నాటి లిబోర్/స్వాప్ వడ్డీ రేటు ఆధారంగా నిర్ణయించడం జరుగుతుంది. ఉదాహణగా ఏప్రిల్, జూన్ 2004 త్రైమాసికానికి మార్చి 2004లో ఆఖరి పనిరోజున గల లిబోర్/స్వాప్ వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకొంటారు.

ప్రస్తుతం ఎన్ఆర్ఇ సేవింగ్స్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటు, స్వదేశీ సేవింగ్స్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీతో ముడివడి ఉంది. అదే ఎన్ఆర్ఇ టర్మ్ డిపాజిట్ల విషయంలో జులై 17, 2003 నుండి

డాలర్ల పై ఇచ్చే లిబోర్/స్వాప్ రేట్లకు అనుగుణంగా నిర్ణయిస్తున్నారు.

3) ఎన్ఆర్ఇ సేవింగ్స్ ఖాతాలపై ఋణాలు :

ఖాతాదారు ఏ సమయంలోనైనా, తన సొమ్మును వాపసు తీసుకొనే అవకాశం ఉన్నందున, బ్యాంకులకు ఈ సొమ్ము పై ఇచ్చే ఋణాలపై ఎటువంటి ప్రత్యక్ష లేదా పరోక్ష మైన 'లీన్' హక్కులు పొందే అవకాశం లేదు.

**అల్పనా కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2003 - 2004/1235